# నక్షత్ర దానం

దానం అనేది గొప్ప కార్యం. పాపాలనుండి విముక్తి చేయటానికి మన పెద్దలు మనకు నిర్దేశించిన గొప్ప సాధనం. ఈ దానాలలో చాలా రకాలు ఉన్నాయి. ప్రస్తుతం నక్షత్ర దానం సంగతి చూద్దాము. వివిధ నక్షత్రాలలో ఏ విధమయిన దానం చెయ్యాలో ఈ నక్షత్ర దానం వివరిస్తుంది.

నారద మహాముని చెప్పిన ఈ దాన విశేషం క్రింది విధంగా ఉంది.

- కృత్తికలో పాయసం దానం చెయ్యవలె
- రోహిణిలో గారెలు దానం చెయ్యవలె
- మృగశిరలో అన్నదానం చెయ్యవలె
- ఆర్ద్రలో గోదానం చెయ్యవలె
- పునర్వసులో పులగం దానం చెయ్యవలె
- పుష్యమిలో బంగారం దానం చెయ్యవలె
- ఆశ్లేషలో నాణెములు దానం చెయ్యవలె
- మఖలో ఉప్పు, తిలలు దానం చెయ్యవలె
- పుబ్బలో చెరుకు, తేనె దానం చెయ్యవలె
- ఉత్తరలో పాలు, అన్నం దానం చెయ్యవలె
- హస్తలో ఏనుగు, రథము దానం చెయ్యవలె
- చిత్తలో శ్రీ గంధపు చెక్క దానం చెయ్యవలె
- స్వాతిలో తనకు ప్రియమయినది దానం చెయ్యవలె



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- విశాఖలో ఎద్దుని దానం చెయ్యవలె
- అనూరాధలో కండువా దానం చెయ్యవలె
- జ్యేష్ఠలో ముల్లంగి దానం చెయ్యవలె
- మూలలో మూలఫలం దానం చెయ్యవలె
- పూర్వాషాఢలో పెరుగు దానం చెయ్యవలె
- ఉత్తరాషాఢలో తేనె, అన్నం దానం చెయ్యవలె
- శ్రవణంలో జల తారకలు దానం చెయ్యవలె
- ధనిష్ఠలో కంబళము దానం చెయ్యవలె
- శతభిషంలో యవలు దానం చెయ్యవలె
- పూర్వాభాద్రలో మేక దానం చెయ్యవలె
- ఉత్తరాభాద్రలో కంచు కుండ దానం చెయ్యవలె
- రేవతిలో అశ్వము దానం చెయ్యవలె
- అశ్వినిలో తిలాదానం చెయ్యవలె
- భరణిలో గోదానం చెయ్యవలె

ఈ పై దానాలు చేసినవాడికి స్వర్గలోక ప్రాప్తి లభిస్తుంది అని నారద మహాముని చెప్పాడు.

Keywords: nakshatra dAnam, nArada muni, nAraduDu, nakshatra dAnamu, Satabhisham, anUrAdha, aSwini, bharaNi, rEvati, pUrvAbhAdra, uttarAbhAdra, uttarAShADha, pUrvAshADha, dhanishTha, SravaNam, jyEshTha, mUlA, gOdAnam



PDF created with pdfFactory trial version www.pdffactory.com